
కరసేవకులను సన్మానిస్తున్న హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ గవర్నర్ సి.హెచ్.విద్యాసాగర్‌రావు, తదితరులు


రాంనగర్ చౌరస్తాలో సీతారాముల పూజలో వాసవీ సేవా సమితి కన్వీనర్ రాజశేఖర్‌గుప్తా, అధ్యక్ష, కార్యదర్శులు


జెమినికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాముడి పూజలో వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు, మహిళలు


డీడీ కాలనీలో శ్రీరాముడి పూజలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి


బాకారంలో జరిగిన శ్రీరాముడి పూజలో రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి, తదితరులు

అంతా రామమయం

- ఆలయాల్లో పూజలు, వీధుల్లో ర్యాలీలు
- స్వీట్లు, ప్రసాదాల పంపిణీ
- ప్రత్యేక తెరలపై బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ వీక్షణ

ముషీరాబాద్/ అంబర్‌పేట జోన్ బృందం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రామమందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు రామనా మంతో మార్మోగాయి. రామాలయాలు, హనుమంతుడి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు బారులుదీరారు. ఆలయ కమిటీ సభ్యులు పలు ఆలయాల వద్ద అన్నదానం, ప్రసాదాలు, స్వీట్లు పంపిణీ చేశారు. రహదారుల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. ప్రత్యేక తెరలు, ఎల్‌ఈడీలు ఏర్పాటు చేసి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను తిలకించారు.


శ్రీరాముడి పూజలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, తదితరులు


రాంనగర్ రామాలయంలో ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ, తదితరులు


ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో అన్నదానం ప్రారంభిస్తున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మధుసూదన్‌యాదవ్


రాంనగర్ మీసేవ వద్ద అన్నదానం చేస్తున్న రాంనగర్ శ్రీపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాగులుయాదవ్


బర్కత్‌పురలో శ్రీరాముడి విగ్రహాలను ఊరేగిస్తున్న బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు, తదితరులు


రాంనగర్ బ్రిడ్జి సమీపంలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


విద్యానగర్‌లో కరసేవకులను సత్కరిస్తున్న అయోధ్య రామతీర్థ ట్రస్ట్ ప్రతినిధులు శేషసాయి, తదితరులు


చిక్కడపల్లిలో శ్రీరాముడి పూజలో మాజీ కార్పొరేటర్ బాల్‌రాజ్‌గౌడ్, చంద్రమోహన్‌గౌడ్, రమేష్, తదితరుల


శ్రీరాముడి పూజలో నాగభూషణంచారి, తదితరులు


హరినగర్‌లో అయోధ్య కరసేవకులను సన్మానిస్తున్న బీజేవైఎం ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గడ్డం నవీన్


ఇందిరాపార్కు, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పూజలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్‌యాదవ్


ఆర్టీసీ క్రాస్‌రోడ్ శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్


అంబర్‌పేట సీపీఎల్ రోడ్డులోని తిరుమలనగర్‌లో..



అంబర్‌పేట్‌లో శ్రీరాముడి పూజలో సిద్ధార్థ ముదిరాజ్


ఫీ వర్ సెంబర్‌లోని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేస్తున్న భక్తులు


శ్రీనివాసపురంలో సీతారామచంద్ర, లక్ష్మణ్ తదితర వేషధారణలో చిన్నారులు


ముషీరాబాద్‌లో శ్రీ హనుమాన్ దేవాలయంలో చిన్నారి


ప్రముఖ కర్నాటక సంగీతకారిణి కుందేటి గాయత్రి శివకుమార్ శిష్యబృందం సాయిబాబా సంస్థాన్ ప్రాంగణంలో నిర్వహించిన రామనామగానామృతం


అయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మేడిబావి బస్తీలో శ్రీరామునికి పూజలు చేసిన బీజేపీ మహంకాళి జిల్లా ఎండోమెంట్ కన్వీనర్ కె.విజయానంద్(నందు), టి. యాదగిరి, బి.వీరేశం, కె. రాజు, వెంకటేష్, వినోద్, రవి, జనార్ధన్


బాపూజీనగర్‌లో అన్నదానం ప్రారంభించిన బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ నవీన్‌గౌడ్


కవాడిగూడ గుడాల బస్తీలో శ్రీరామునికి పూజలు చేసిన బీఆర్‌ఎస్ నేతలు బల్లెకారి రమేష్, రాములు,. కల్యాగోపి


దోమలగూడ తాళ్లబస్తీలో రాముని చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బీజేపీ నేతలు


గాంధీనగర్ ఘంటసాల పార్కులో పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, తదితరులు


శివాలయం చౌరస్తా వద్ద శ్రీరామునికి పూజలు నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్ విశ్వం, నాయకులు

అంబర్‌పేట సమగ్రాభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నల్లకుంట, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని పాములబస్తీలో రూ.28 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్లు బి.వెంకటరెడ్డి, కె.పద్మావతిడీపీరెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జీహెచ్‌ఎంసీ డీఈ ప్రవీణ్‌కుమార్, ఎలక్ట్రికల్ డీఈ వెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గోల్నాక, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గోల్నాక డివిజన్ నింబోలిఅడ్డ ఎస్సీ హాస్టల్ లేన్‌లో రూ.9.5 లక్షలతో నిర్మించ తలపెట్టిన డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజలను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ముషీరాబాద్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా శ్రీధర్‌రెడ్డి


శ్రీధర్ రెడ్డి

ముషీరాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు కొండా శ్రీధర్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి బీఆర్‌ఎస్‌లో పనిచేస్తున్నానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



బాలరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఆమ్‌ఆద్మీపార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సత్యనారాయణ వ్రతంలో ఆమ్‌ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, పార్టీనేతలు మంజుశ్రీ, సత్యనారాయణ. నర్సింగ్ యమునాగౌడ్, రమేష్, శ్రీనివాస్ -కవాడగూడ, ఆంధ్రజ్యోతి


గంజాయి విక్రయిస్తున్న దశరత్‌ను అరెస్టు చేసిన ముషీరాబాద్ ఎక్సైజ్ సీఐ డి. రామకృష్ణ, ఎస్సైలు

గంజాయి విక్రయదారుడి అరెస్టు

ముషీరాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిపై దాడి చేసి గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసిన సంఘటన ముషీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో జరిగింది. సోమవారం ముషీరాబాద్ ఎక్సైజ్ సీఐ డి. రామకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలోని సీతాఫల్‌మండి, రవీంద్రానగర్, సికింద్రాబాద్‌లో అక్రమంగా నాకోట్ దశరత్ గంజాయిని విక్రయిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి అతడి వద్ద నుంచి 1.276 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆయనపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో స్టేషన్ ఎస్సైలు శ్రావణ్ కుమార్, నాగలక్ష్మి, రమేష్ బాబు, కానిస్టేబుల్లు వివేక్, ప్రవీణ్, హైమా, ధనలక్ష్మి పాల్గొన్నారు.


మహాయాగంలో నవగ్రహ పూజలు చేస్తున్న వేద పండితులు

ప్రత్యంగిర మహాయాగంతో లోక కల్యాణం

- సిద్ధేశ్వరానంద భారతీ మహా స్వామి

కవాడిగూడ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కోటి ప్రత్యంగిర మహా యాగంతో లోక కల్యాణం జరుగుతుందని, నవగ్రహాల కల్యాణంతో అన్ని రకాల అరిష్టాలు తొలగి భక్తులకు అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని సిద్ధేశ్వరానంద భారతి మహా స్వామి పేర్కొన్నారు. అయోధ్య శ్రీరామమందిరంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ జరగడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీరామజపం ఆలపించాలని సూచించారు. ఎన్‌టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి ప్రత్యంగిర మహాయాగం రెండో రోజు సోమవారం నవగ్రహాల కల్యాణం, హోమం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రమ్యానంద భారతి స్వామి, పీఠం కో ఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్ పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళం

అఫ్జల్‌గంజ్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి హైదరాబాద్ సర్కిల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్ రూ.34,16,750 విరాళాలు అందించారు. ఈ చెక్కును సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ రమేశ్‌కుమార్, డీజీఎం జితేంద్రకుమార్ శర్మ, లెఫ్టినెంట్ కేడర్ అత్యుల ఆనంద్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు అందజేశారు. సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా తాము విరాళాన్ని యుద్ధవీరులు, మాజీ సైనికులు, యుద్ధ వితంతువుల సంక్షేమానికి అందజేశామన్నారు.


గవర్నర్‌కు చెక్కు అందజేస్తున్న ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్‌కుమార్


టీ-20 క్రికెట్ చాంపియన్‌షిప్‌లో విన్నర్స్, రన్నర్స్‌కు బహుమతులను ప్రదానం చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ హనుమంతరావు

కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

బర్కత్‌పుర, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): 43వ రాజీవ్‌గాంధీ ఆలిండియా యూ-19 టీ-20 క్రికెట్ చాంపియన్‌షిప్ క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీఎఫ్ఐ) చైర్మన్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో ఎల్.బి.స్టేడియంలో ఆదివారం రాత్రి విజయవంతంగా నిర్వహించారు. పోటీలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ క్రీడలు, క్రీడాకారులను ఎల్లప్పుడు వెన్నంటి ఉంటూ ప్రోత్సాహిస్తున్న వీహెచ్‌ను ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ జీవితంలో క్రీడలకు కూడా ప్రముఖ పాత్ర ఎంతో ఉందని, అన్ని వర్గాల క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా చేయూతనందివ్వాలని కోరారు. ఫైనల్స్‌లో హైదరాబాద్ జట్టుతో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సీఎఫ్ఐ జట్టు పోటీ పడింది. ఆ పోటీలో హైదరాబాద్ జట్టు విజయం సాధించింది. విన్నర్స్, రన్నర్స్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శంభుల శ్రీకాంత్‌గౌడ్, అధ్యక్షుడు సయ్యద్ సాదిక్ బాషా, కార్యదర్శి అమర్జిత్‌కుమార్, ఆది అవినాష్, రజనీకాంత్, పురుషోత్తమ్ ఆగర్వాల్, భాస్కర్ పాల్గొన్నారు.


సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో అంతర్లీనం కవిత్వం, ఆకాశమంత కథల సంపుటి పుస్తకావిష్కరణలో రచయిత్రులు మామిడాల శైలజ, నామని సుజనాదేవిల సత్కరించిన జస్టిస్ జి.చంద్రయ్య. కార్యక్రమంలో పద్మశ్రీలత, వేమూరి భరత్ తదితరులు పాల్గొన్నారు. -రాంనగర్, ఆంధ్రజ్యోతి